అడ్డంకులపాడు అనే ఊళ్ళో అది ఒక ఆఫీసు. అందులో స్టాఫ్ రకరకాలు.

మేసేగాడిదను కూసే గాడిద చెడగొట్టినట్లు పనిలేనివాడు పనున్నవాడిని కుళ్ళు జోకులతో పని చెడగొట్టేవాళ్ళు; అమ్మాయిల్తో హస్కు కొట్టి కృతక సాహసాలు చెప్పి రాని నవ్వు నవ్వేవాళ్ళు; సొంత విషయాలు ఏకరువు పెట్టి మా వారు ఇలా, అలా అంటూ బోరు కొట్టించే మహిళా ఉద్యోగులు; రాజకీయాలమీద, ఆఫీసుల మీద, మనుషుల మీద రూమర్సు కొట్టించేవాళ్ళు.

ఎవరి పనుల్లో వాళ్ళున్నారు.

ఓ మంగళవారం అదే గోవిందా ఫార్మస్యూటికల్స్ మేనేజరు గోవిందం తన స్థూల శరీరాన్ని ఊపుకుంటూ ఆదరాబాదరా ఇల్లుకట్టి, పిల్లలకు పెళ్ళిళ్ళుచేసి చేతులు కడుక్కున్నాడు. కాస్త కలం పోటుకు బోణీ కాకుండా ఊరుకోడు కాబట్టి దబాయించాలనుకున్నాడు గోవిందాన్ని.

ఈ బెట్టు సీతాపతికి మామూలు. బల్లకింద చెయ్యి పెట్టడం ఉద్యోగం పుట్టుకతో పుట్టిన బుద్ధి. రోజూ ఎంతో కొంత ఆమ్యామ్యా పడితేనేగాని అతనికి కక్కుర్తి తీరదు.

"ఈ ఆఫీసుల్లో పవిత్రుడు ఎవడంట? ఉపకారమో, ఉత్తరమో, దక్షిణకో కక్కుర్తి పడనివా డెవడు?" అని ఉన్నమాట నిర్మొహమాటంగా మొహం పగలగొట్టినట్లు మాట్లాడతాడు సీతాపతి.

బాహాటంగా పైసలు గుంజుతున్నా కూర్మావతారం సెక్షన్ సూపర్నెంటయి

# యథా అధికారి తథా సిబ్బంది

టి. బ్రహ్మానందశాస్త్రి

సీతాపతి దగ్గరకు వెళ్ళాడు.

"ఈ బిల్లు ఇప్పుడే చిటికెల మీద పాస్ చేసి పైకం ఇవ్వాలి" అని మొహంమీద కొట్టినంతపని చేశాడు.

వంచిన తల ఎత్తకుండా పాసార్టర్లను బరికే సీతాపతి ఓసారి తల ఎత్తి బిల్లుని పక్కకు పెట్టి, "నిమిషాలమీద పన్లు కావడానికి ఇదేం ఇంజను కాదండీ! బిల్లుని పరిశీలించాలి" అని మళ్ళా పనిలో పడ్డాడు.

"ఆఫీసరుచేత సంతకం పెడిపించానయ్యా" అన్నాడు ఘరానాగా గోవిందం.

ఆఫీసరు చలపతి పట్టి చపలపతి. ప్రభుత్వ ధనాన్ని జల్సాగా ఖర్చు పెట్టగల ధైర్యశాలి సొంత సిబ్బంది ప్రయోజనంతో డబ్బులు గిట్టించుకోగల ధీమంతుడు. ఆయనకు డబ్బే ప్రధానం. అదీ ఇదీ అంతా వెరసి, సర్వీసులో దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకోగల్గి, ఇహ రిటైర్మెంటు దగ్గర పడుతోంది అనుకునేలోపల నా, తిలా పాపం తలో పిడికెడు తనకీ ముడుతుందని మూతి ముడుచుకుని ముంగిలా తందానతాన అనడం రివాజు.

ఓ సారి బుచ్చెమ్మ తన మగడు బుచ్చెన్న సర్వీసులో ఉండగా చనిపోవడం వలన కుటుంబ సంక్షేమ బిల్లు సమర్పించుకుంది.

చచ్చినవాడి బిల్లుకి వచ్చిందే సొమ్మని రెండు వందలు అవుతుందని ఖచ్చితంగా చెప్పాడు సీతాపతి.

"ఈ పీనుగు మీద పిండాకుడు ఏమిటయ్యా?" అని మందలింప చూశాడు కూర్మావతారం.

సీతాపతికి ఎదుటి వాడిని ఎలా బోల్తా కొట్టించాలో వెన్నతో పెట్టిన విద్య."తుడుపుడు కళ్ళాం ఆశ వుండాలి, గురువుగారూ" అన్నాడు సీతాపతి.

కూర్మావతారం 'పైవాడూ, కిందవాడూ కిట్టించుకుంటుంటే తనకుమాత్రం ఆశలేదా?' అనుకుని వూరుకున్నాడు.

బుచ్చెమ్మ వచ్చింది.

"మా బిల్లు, సార్... మా వారు..."

"తెల్సును, తల్లీ. వారు పోయినప్పుడు పెట్టిన చావు తగలపేత కార్యక్రమానికి యిచ్చిన అయిదు వందల్లో రెండు చలపతిగారికి ఇచ్చావుట. ఇప్పుడు రెండు వేలు ఇచ్చావుటగా? మరి ఆ చేత్తోనే మరో రెండు పచ్చనోట్లు పడెయ్, తల్లీ" అన్నాడు అతి వినయంగా సీతాపతి. చటుక్కున ఆ విషయం గుర్తువచ్చి కూర్మావతారం నోరు మెదపలేదు.

సీతాపతి గోవిందాన్ని తేరిపార చూశాడు. "బిల్లుమీద బరువేదయ్యా?" అన్నాడు.

"పేపర్ వెయిట్ అక్కడే ఉంది గందా?" అని టక్కున చెప్పాడు గోవిందం.

"లాభంలేదు. బరువు కూర్చేవాలి!"

"నా బరువు దానిమీద పడితే అది కాస్తా చిరిగి ఊరుకుంటుంది" అన్నాడు, తన గారపళ్ళను బయటపారేసి ఇకిలిస్తూ.

"అదేం కుదరదు. లోగడ చేసిన బిల్లులకు శఠగోపం పెట్టావు. ఈ సారి పది పడవలు పడాల్సిందే!" అన్నాడు సీతాపతి ఖండితంగా.

"ఆఫీసరు కలంపోటు పొడిచింది నీలాంటి ఆషాఢభూతిని దాటడానికే" అన్నాడు గోవిందం.

అయితే ఆరునెలలు పడుతుంది. రెండేసి నెలల నుంచి నీలాంటి సవాలక్ష బిల్లులు కట్టలు పడివున్నాయి" అన్నాడు సీతాపతి సాలోచనగా.

"ఆఫీసరు బిల్సు నిల్లని చెప్పాడు?"

"అది నీ కనవసరం. బిల్లుల పుస్తకాల్లో అన్నీ నిల్లే. పాడ్‌లలోమాత్రం ఫుల్లు."

"ఆ విషయం నాకు అనవసరం. నా బిల్లు నిమిషాలమీద కావాలి."

"ఆయనకు ఎంతిచ్చా వేమిటి?"

"అయిదు..."

"అమ్మో... అయిదువేలే... మరి మరో అయిదు వందలకు అలా ఏడుస్తావేంటి? నా కడుపుబ్బు తీరే దెలా?" అన్నాడు నోరు చప్పరిస్తూ.

సీతాపతి అభ్యర్థన కాదనలేక అడిగింది పడేసి, అర్ధగంటలో కాష్ తీసుకుని జారుకున్నాడు గోవిందు. అతను వెర్రివాడేం కాదు. రెండు లక్షల మందులు నష్టయి చేసి, అయిదు లక్షలకు గిట్టింది. నికర లాభం రెండు లక్షలు పట్టాడు, ఖర్చులుపోను.

"వద్దాడురా పక్షి!"- అని రోజువారి సంతృప్తి పడ్డాడు సీతాపతి. డిస్కో మ్యూజిక్ రికార్డులా అందరి దగ్గరా అమ్మ మ్యా చిట్కాలు వదిలి జీతం కాకుండా గీతం బాగా కూడబెడు తున్నాడు.

సీతాపతికి ఇల్లు కట్టాలనే కోరిక వుంది. భార్యాభర్తల పేర అరడజను బాంకుల్లో అమ్యామ్యా బాపతు పాతికవే లవుతుంది. ఆ నల్ల ధనానికి తెల్లరంగు పులమకపోతే పే డబుల్ యూడీ నూవ శ్మశానంటు గతి పడుతుంది అని భయపడ్డాడు.

భార్య స్వరాజ్య లక్ష్మి సలహాతో రాజమార్గం చీటీ కంపెనీలో ఇరవైవేలు పాడాడు- నిత్యం వచ్చే ఆందానీ వంటలో నెలనెలా వాయిదాలు కట్టలేక పోతామా అని.

వెరసి నలభై అయిదు వేలతో మామ గారి పేర్న మంచి సెంటర్లో ఓ స్థలం కొని నెలరోజుల్లో స్లాబు లెవెల్ దాకా లాగేశాడు.

రోజులు మనకోసం ఆగకుండా పరిగె డుతున్నాయి.

చలపతి ఆఫీసరు హోదాలో గుంజు తూనే ఉన్నాడు.

కూర్మావతారం ఫైళ్ళమీద తద్దినం పెట్టేవాడి తమ్ముడిలా పక్క సంతకం పచ్చ ఇంకుతో పొడిచి పొడిపొడిగా జేబులో వేసుకుంటున్నాడు.

సీతాపతి ప్రతి బిల్లుమీదా తద్దినం పెడుతూ తడితడిగా జేబులు తడుపు కుంటున్నాడు.

ఏకసభ్య విచారణకు ఆందానీ భవనం మీద ఎప్పాయింటయి, సిబ్బంది పాలిట యమధర్మ రాజుగా అవతారం దాల్చి ఎకా యెకీ ఆఫీసు రూంకి వేంచే సినన అప్పల నరసింహం- ఆఫీసరు చలపతికి లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చి, సీతాపతిని తన ప్రత్యేక గదిలోకి కబుర్ంపాడు.

ఆయన పేరు చెబితే అందరికీ హడల్. చాలా స్ట్రిక్టు. అవినీతి అంటే మండిపడతాడు. విత్తనాలలో తాలు గింజలు ఏరినట్లు ఏరెయ్యడమే అతని పని.



సీతాపతికి కాళ్ళు వణికాయి.

అతివినయంగా వెళ్ళి చేతులు కట్టుకు నించున్నాడు.

"ఏదో ధూర్తలక్షణంలా వుంది నీ పోజు. ఇల్లు కడుతున్నావట. ఆఫ్టరాల్ సీనియర్ అసిస్టెంటువి. నీ కంత డబ్బు ఎక్కడిదయ్యా?" అని గాండ్రించాడు అప్పల నరసింహం.

"అది మా స్థిరాస్తి, సార్!" అన్నాడు ఠక్కున.

"మరి ఈ బాంకి ఎక్కవుంట్లన్నీ ఓపెన్ చేసి ఆ డబ్బు విడివిడిగా వేశావా?" అని ఓ నంబర్లున్న కాగితం ముందుకి తోశాడు.

సీతాపతి పని ఔటయి పోయిం దనుకున్నాడు.

"నీ జాతకం మందగ్గరుంది... చలపతి చిన్న కలంపోటుతో డబ్బులు గుంజుతూ వుంటే కళ్ళు కుట్టి, ఎదురు డబ్బులిచ్చి ఫరమ్ బిల్లుల సెక్షనులో వేయించుకుని యథా ఆఫీసరు-తథా సిబ్బంది అని నిరూపించావు" అన్నాడు అప్పల నరసింహం.

ఆ దెబ్బతో కరెంటు షాకు తగిలిన వాడిలా కాళ్ళమీద పడ్డాడు-పిల్లలు కలవాడిని, క్షమించమని.

"నీ పైవాడు తింటే నువ్వూ తింటావా?" అని తెయ్యిమని లేచి, వెళ్ళమన్నాడు అప్పల నరసింహం.

బోనుతెరిస్తే ఉరికిన ఎలక పిల్లలా బయటపడ్డాడు చెమటలు కక్కుకుంటూ. స్టాఫంతా ఎవరితన్న వాళ్ళు మడిగట్టేసుకున్నారు.

జీతాల రోజున ఎవరో అపరిచిత వ్యక్తి హుటాహుటిన వచ్చి, స్టాఫ్ ముందు చలపతికి, కూర్మావతారానికి, సీతాపతికి మూడు కవర్లిచ్చి సంతకాలు తీసుకున్నాడు.

కవర్లు విప్పిన కూర్మావతారం హతాశుడైతే- సీతాపతి, చలపతి కుప్పలా కూలబడ్డారు.

విషయం ఏమిటంటే... పందికొక్కుల్లా ప్రజాధనం మేసిన ఇద్దర్నీ సస్పెండు చేస్తే, అప్పుడప్పుడు చిల్లర డబ్బులకు కక్కుర్తిపడిన కూర్మావతారాన్ని శాశ్వతంగా ఆరామ్ సెక్షనుకు బదిలీ చేశారు.

(గమనిక:-ఇది ఎవర్నీ ఉద్దేశించి వ్రాయలేదు. కేవలం వ్యంగ్య ప్రధానమే. పేర్లు కల్పితం. -రచయిత.) ✱

